జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- మండల ప్రత్యేకాధికారుల వ్యవస్థ బలోపేతం - కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వెనుకబడిన కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ఇకనుండి మండలాల్లో మండల ప్రత్యేక అధికారుల పరిపాలన వ్యవస్థను మరింత బలోపేతం అయ్యేలా చూస్తానని పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌గా ఆమె ఉదయం బాధ్యతలను స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాల విభజన అనంతరం కర్నూలు జిల్లా చాలా వెనుకబడిన జిల్లా గా ఉందని, చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. చేయవలసిన పని చాలా ఉందని తెలిపారు. తాను ఈ ప్రాంతంలో పని చేయలేదని, ఎక్కువగా వైజాగ్, కృష్ణా జిల్లాల్లో పని చేశానని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న సానుకూలమైన అంశాలు, బలహీనతలు అన్నింటినీ సమగ్రంగా తెలుసుకుంటానన్నారు. జిల్లాకు ప్రత్యేకంగా కావలసిన అవసరాలపైన, ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన హౌసింగ్, రీ సర్వే తదితర కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ అమలు చేసి జిల్లాను రాష్ట్రం లోనే అగ్ర భాగాన జిల్లాగా తీర్చిదిద్దేందుకు తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని కలెక్టర్ వివరించారు. నూతన కలెక్టర్ కు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఒ నాగేశ్వర రావు, జిల్లా అధికారులు పూల గుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు..

సమయపాలన పాటించాలి : కలెక్టర్

ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం కలిగించేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమావేశ భవనంలో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు కార్యాలయాలకు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను కూడా అధికారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కృష్ణా, విశాఖ జిల్లాల్లో రెవెన్యూ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పరిశ్రమల శాఖల్లో పని చేశానని, ప్రస్తుతం ఈ జిల్లాకు కలెక్టర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు.. ప్రభుత్వం ప్రాధాన్యత అంశాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వాట్సప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో కూడా తాను చురుకుగా ఉంటానన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ సృజన

అధికారులు ఏ అంశం పై అయినా వేగంగా స్పందించడం, సమాధానం ఇవ్వడాన్ని తాను కోరుకుంటానన్నారు. జిల్లా అధికారులు ఫైల్స్ ఈ-ఆఫీస్ లోనే పంపాలని, వాటిని వేగంగా పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు. అధికారులు ఫైళ్ల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి ఏ అవసరం ఉన్నా, తనకు ఫోన్ చేయవచ్చని, సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. అధికారులందరూ వారి వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆయా శాఖల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానన్నారు. మండల స్థాయిలో ఉన్న స్పెషల్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలుతో పాటు ప్రజల సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఒ నాగేశ్వర రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పని అడ్డాల్లో
చలువ పందిళ్లు అవసరం

- భవన నిర్మాణ కార్మిక సంఘం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోనీ మట్టి పని అర్ధాలలో చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు కె.సుధాకరప్ప డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు సూర్యనారాయణ భవన్‌లో శరీన్ నగర్ మట్టి పని అడ్డా మేస్త్రీల సమావేశం నగర ఉపాధ్యక్షుడు జి.ఏసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు కె.సుధాకరప్ప మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమై నెల కావస్తున్నా ఇంతవరకు చలివేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఎండలు 40 డిగ్రీలలో తీవ్రమవుతున్నాయని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని మట్టి పని అడ్డాలలో చలువ పందిళ్లు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ఉదయం 9 గంటలకు అడ్డాల దగ్గరకు వచ్చి 11 గంటల వరకు అడ్డా మీద ఉండి పని దొరికితే పనికి వెళతారని లేదంటే అక్కడ మూడు గంటల పాటు వుంటారని, ఆ సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల చాలామంది కార్మికులు అస్వస్థతకు గురి అవుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపారు. రూ.వేల కోట్ల సంక్షేమ బోర్డులో జమ అవుతున్నా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని తెలిపారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా కర్నూలు నగరంలో ఎక్కడైతే మట్టి పని అడ్డాలు ఉన్నాయో ప్రతి అడ్డాలో చలువ పందిళ్లు చలివేంద్రాలు ఏర్పాటు చేసి కార్మికులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మేస్త్రీలు శ్రీనివాసులు, కృష్ణ దాసు, పి. వెంకటస్వామి, అయ్యస్వామి, సరోజమ్మ, శేషమ్మ, మరియమ్మ, రమాదేవి, కమలమ్మ, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకరప్ప

జీతాలు, పింఛన్లు చెల్లించలేని ప్రభుత్వం

- ఎపి అమరావతి జెఎసి - సెల్ ఫోన్లు స్విచ్ఛాఆఫ్ చేసి నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతినెల జీతాలు పెన్షన్లు కూడా చెల్లించలేని స్థితిలో ఉందని ఎపిజెఎసి అమరావతి జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి సెక్రటరీ జనరల్ కెవై.కృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఎపి జెఎసి అమరావతి రెండో దశ పోరాటంలో భాగంగా ఉద్యోగులు తమ సెల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి నిరసన తెలిపారు. గిరి కుమార్ రెడ్డి సెక్రటరీ జనరల్ కెవై. కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి, ఉపాధ్యాయుడు, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ స్వచ్ఛందంగా ఉద్యమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏ ఒక్కఉద్యోగి కూడా ఆనందంగా లేని పరిస్థితి ఉందన్నారు. ఉద్యోగులు మౌనంగా ఉంటే భవిష్యత్ లో ఉద్యోగుల భవిష్యత్ ఏవిధంగా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు. ఈ మలిదశ ఉద్యమ కార్యచరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జెఎసి నాయకులు నాగేశ్వరరావు, మద్దిలేటి, సూరిబాబు పాల్గొన్నారు.

రాయలసీమ సమస్యలపై కర్తవ్య దీక్ష

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాయలసీమకు జరుగుతున్న అన్యాయం తరతరాలుగా మోసపోతున్న రాయలసీమకు సమన్యాయం జరగాలంటే నీళ్లు, నిధులు, నియామకాల్లో సమాన వాటా కావాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24న రాయలసీమ కర్తవ్య దీక్ష నిర్వహిస్తున్నట్టు రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు పాత కంట్రోల్ రూమ్ దగ్గర గల బైరెడ్డి కాంప్లెక్స్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదన్నారు. ఉన్నవాటికి నిధులు కేటాయించలేదని, రాయలసీమను ఎడారిగా మార్చారని మండిపడ్డారు. కర్ణాటకలో అప్పర్ భద్ర పేరుతో అనధికార ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి అక్రమ కట్టడాలు కడుతున్నారని విమర్శించారు. ఇలాంటి అనధికార ప్రాజెక్టును కేంద్ర జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం సరైంది కాదన్నారు. అక్రమంగానే నిధులు కేటాయించిందన్నారు. సిద్దేశ్వరం దగ్గర తీగల వంతెన సైతం వ్యతిరేకమన్నారు. ఇప్పటికే శ్రీశైలంలో చుక్క నీరు లేకుండా నాకేశారని, ఇలాంటి దిక్కుమాలిన వ్యవస్థలో ఉన్నామన్నారు. ఇన్ని సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఒకసారి అయిన రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. సొంత ప్రయోజనాల కోసం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం ఢిల్లీ ప్రయాణం కాదన్నారు. ఇలాంటి సమస్యలను ఉద్దేశ్యంతో రాయలసీమ కు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడం కోసమే ఈ నెల 24 న ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు ఈ దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ దీక్షకు రాయలసీమ మేధావులు, ప్రజలు, పార్టీల నాయకులు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ దీక్షలో రాయలసీమ గురించి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీ ఇంచార్జ్ పిబివి సుబ్బయ్య మాట్లాడుతూ బైరెడ్డి చేస్తున్న దీక్షకు ఆమాద్మీ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. భవిష్యత్ లో పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి

'వలస' జీవితాల్లో ఆశా కిరణాలు...

సీజనల్ హాస్టళ్లు... - జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 76 సీజనల్ హాస్టళ్ల ఏర్పాటు
- డ్రాపౌట్ నివారణే లక్ష్యం

ప్రజాశక్తి - హోళగుంద

వలస విద్యార్థుల జీవితాల్లో సీజనల్ హాస్టళ్లు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 76 సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేశారు. జిల్లాలో డ్రాపౌట్స్‌ను నివారించడమే లక్ష్యంగా ఈ హాస్టళ్లను ఏర్పాటు చేశారు.

ప్రతేడాది తప్పని వలసలు

జిల్లాలో పశ్చిమ ప్రాంత పల్లెల్లో కేవలం వర్షంపై ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తున్నారు. అతివృష్టి, అనావృష్టి బారినపడి ఆశించిన దిగుబడులు అందడం లేదు. దిగుబడులు ఆశాజనకంగా లేకపోవడం, గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందక చిన్న, మధ్య తరగతి కుటుంబాలు పిల్లలతో సహా వలసలు వెళ్తున్నారు. ఈ తంతు ప్రతేడాది కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా మంత్రాలయం, ఆలూరు, ఆదోని, పత్తికొండ, డోన్ తదితర ప్రాంతాల నుంచి వేలాది రైతు కుటుంబాలు సుదూర ప్రాంతాలైన బెంగళూరు, హైదరాబాద్, గుంటూరుకు వలస వెళ్లారు. తల్లిదండ్రులు వలస వెళ్లినా పిల్లలను వారి వెంట తీసుకెళ్లడం వల్ల చదువుకు ఆటంకం కలుగకూడదని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు 76 సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేశారు.

వలస విద్యార్థులను ఆదుకుంటున్న సీజనల్ హాస్టళ్లు

వలస విద్యార్థులకు సీజనల్ హాస్టళ్లు ఎంతో ఉపయోగకరంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, రాత్రి భోజనంతో పాటు పాఠశాల సెలవు రోజుల్లో మూడు పూటలు భోజనం పెడుతున్నారు. డిఎడ్, బిఎడ్ పూర్తి చేసిన ఉపాధ్యాయులు వచ్చి నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు.

డ్రాపౌట్స్‌కు చెక్

జిల్లాలో 76 సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయడం వల్ల డ్రాపౌట్స్‌కు చెక్ పడింది. దాదాపు 3800 మంది విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతేడాది వలస వెళ్లే ప్రాంతాలను జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అధికారులతో పాటు మండలస్థాయి విద్యాధికారులు ముందుగానే గుర్తిస్తారు. ఈ ప్రాంతాల్లో వర్షాలు సరిగ్గా కురవక, ఆర్థిక పరిస్థితి క్షీణించి పూట గడవడం కష్టంగా ఉంటుంది. చిన్న, మధ్య తరగతి కుటుంబాలు కుటుంబ సభ్యులతో సహా వలస వెళ్తారు. వారి పిల్లలకు సీజనల్ హాస్టళ్లు తోడ్పాటునందిస్తున్నాయి.

పాఠాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు

జిపిఎస్ కెమెరాతో అవినీతికి కళ్లెం

సీజనల్ హాస్టళ్లలో ప్రతిదీ జిపిఎస్ కెమెరాలో బంధించి జిల్లా అధికారులకు రోజూ హాస్టల్ నిర్వాహకులు చేరవేయాల్సి ఉంటుంది. అవినీతికి కళ్లెమేసినట్లేనని పలువురు పేర్కొంటున్నారు. గతంలో ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేక జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు సీజనల్ హాస్టళ్లను తనిఖీ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ప్రస్తుతం హాస్టళ్లను పర్యవేక్షించడం సులువుగా మారింది. 76 సీజనల్ హాస్టళ్లలో జరిగే రోజువారీ కార్యక్రమాలను జిపిఎస్ కెమెరా సహాయంతో జిల్లా అధికారులకు చేరతాయి. జిపిఎస్ ఫొటోలను ఆధారంగా చేసుకుని బిల్లులు మంజూరు చేస్తామని జిల్లా అధికారులు పేర్కొంటున్నారు.

సీజనల్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్ (ఫైల్)

సీజనల్ హాస్టల్‌లో అన్ని సౌకర్యాలూ ఉన్నాయి

- విద్యార్థి, కె.నరసింహులు, హోళగుంద

సీజనల్ హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. గత నవంబర్‌లోనే మా తల్లిదండ్రులు ప్రకాశం జిల్లా ఒంగోలుకు వలస వెళ్లారు. అప్పటి నుంచి నేను సీజనల్ హాస్టల్‌లో ఉంటున్నాను. ఇక్కడ నాకు ఉదయం అల్పాహారం, రాత్రి భోజనంతో పాటు సెలవు రోజుల్లో మూడు పూటలు తిండి పెడుతున్నారు. మేము రోజూ వెళ్లే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో నా చదువు అంతంతమాత్రంగా ఉండేది. ఇక్కడ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నాకు గతంలో కంటే ఇప్పుడు చదవడం, రాయడం సులభమైంది.

స్పందనకు వినతుల వెల్లువ

చిరునవ్వుతో అదనపు కమిషనర్ పలకరింపు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో సోమవారం స్పందన కార్యక్రమం కర్నూలు నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పివి. రామలింగేశ్వర్ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలలో ప్రధానంగా ఇంజనీర్స్ కాలనీ వాసులైన సోనియా , ఇతరులు తమ వీధి యందు ఉన్నటువంటి పార్కు స్థలం ఆక్రమణకు గురి అయినదని, కావున దీని పై వీలైనంత త్వరగా చర్యలు తీసుకొనవలసినదదిగా కోరారు.ఆటో నగర్ కి చెందిన ఫయాజ్ తమ అపార్టుమెంటు ముందు సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేనందున, మురుగు నీరు వలన తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. వీలైనంత త్వరగా కాలువ నిర్మాణం చేపట్టి తమ సమస్య పరిష్కరించాలని అభ్యర్థించారు. నిర్మల్ నగర్ కి చెందిన సత్యనారాయణ , తమ అపార్టుమెంటు ముందు సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేనందున, మురుగు నీరు వలన తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని చెప్పారు. ఎస్ఆర్‌పేట వాస్తవ్యులైన శ్రీనివాసులు , తమ వీధిలో ఉన్నటువంటి డ్రైనేజీ పూడిక ఉండుట చేత బ్లాక్ అయ్యి దుర్గంధం వస్తున్నదని,వీలైనంత త్వరగా డీసిల్టింగ్ చేపట్టి, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. పోస్టల్ కాలనీ కి చెందిన హఫిజా , తమకు గతంలో టిడ్కో గృహం మంజూరు అయిందని, తాము ప్రభుత్వంతో ప్రతిపాదించబడిన రుసుమును కూడా కట్టిఉన్నామని, ప్రస్తుతం తమ ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణముగా, తమ పట్టాను కాన్సల్ చేసి, తాము కట్టిన రుసుమును తిరిగి ఇప్పించాలని కోరారు. స్పందన కార్యక్రమంలో ఎస్ఇ వేణుగోపాల్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ మోహన్ కుమార్ , మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఒ జునీద్ , ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

చిన్నటేకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నిరసన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండల టిడిపి ఆధ్వర్యంలో చిన్నటేకూరు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగేళ్లలో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీలను 14 సార్లు పెంచి దాదాపుగా రూ.57 వేల కోట్ల భారాన్ని మోపిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతన్నలకు నిరంతరం తొమ్మిది గంటల కరెంటు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కథలు చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు సరైనటువంటి టైమింగ్స్ లేకుండా తన ఇష్టారాజ్యంగా కరెంటు ఇవ్వడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు అష్ట కష్టాలు పడుతూ సరైన సమయానికి పంట చేతికి రాక పంటలు ఎండిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉరితాలు బిగించాలని ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. రైతన్నలు మేల్కొని ఈ ప్రభుత్వం పై తిరుగుబాటు చేయాలన్నారు. మండల నాయకులు పర్ల ఎంపిపిటిసి సభ్యులు మేకల శేషన్న, తడికనపల్లి సర్పంర్పంచి సహెరాభి, మాదేశ్ ఆంజనేయులు మహేష్ గౌడ్ రమణ ధనుంజయ రామాంజనేయులు సల్కాపురం దేవేంద్రారెడ్డి, కరీం దస్తగిరి రాయుడు రంగారెడ్డి మస్తాన్, విజయ్, కృష్ణ నాయుడు రామ నాయుడు కోటి సుబ్బరాయుడు మహానంది బతకన్న వెంకటేష్, రామకృష్ణ, మాబు నీలకంఠం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

అభివృద్ధి వైసిపి ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి- తుగ్గలి

గ్రామాల అభివృద్ధి వైసిపిధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. సోమవారం జొన్నగిరి గ్రామంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం స్థానిక నాయకులు సోమశేఖర్ రెడ్డి, ఎర్ర నాగప్ప, గుంత రాఘవేంద్ర, గుంత దేవి, పక్కీరప్ప,తెరప్ప, దివాకర్ తదితర ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని గ్రామాలను అభివృద్ధి దశలో తీసుకొని పోతున్నారు అన్నారు. వైసిపి కమిటీ అధ్యక్షులు నగేష్ యాదవ్, సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కందుకూరి జయంతి సందర్భంగా నాటకాలు

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

ప్రఖ్యాత నాటకకర్త, కవి సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 16న నిర్వహిస్తుందని అధ్యక్షులు పత్తిఓబులయ్య తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో టిజివి కళాక్షేత్రం ఆధ్వర్యంలో సైతం మూడు రోజులపాటు తెలుగు నాటక రంగ దినోత్సవాలు నిర్వహిస్తున్నామని పత్తిఓబులయ్య తెలిపారు. ఈనెల 14, 15వ తేదీలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాటక రంగ సంస్థలకు ఏకాంకం, పద్య పోటీలు ఉంటాయని, ఇందులో 14వ తేదీ రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణ రాయబారం, కర్ణ రహస్యము, సుభద్రా రాయబారం, గయోపాఖ్యానం, రామాంజనేయ యుద్ధము, శ్రీకృష్ణ రాయబారం, తులాభారం అలుకసీను, నాటకాల్లోని ఒక్కో అంకము ప్రదర్శనలు ఉంటాయన్నారు. రెండో రోజు అయిన 15వ తేదీ మాయల మరాఠీ, గయోపాఖ్యానం, రామాంజనేయ యుద్ధము, సత్య హరిశ్చంద్రకాటిసీను, శ్రీకృష్ణ రాయబారం, సత్య హరిచంద్ర కాటిసీను, ప్రదర్శనలు ఉంటాయన్నారు. మూడో రోజు అయిన 16వ తేదీ ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు టిజివి కళాక్షేత్రము కళాకారులచే శ్రీకృష్ణ కర్ణార్జునీయము పద్య నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. నాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన కళాకారులకు పురస్కార ప్రధానం చేస్తామన్నారు. 14 ,15 తేదీల పద్య నాటక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు అతిథులచే ప్రారంభోత్సవం చివరి రోజున బహుమతులిస్తారన్నారు.కార్యక్రమాలకు ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయ కోరారు. ఈ పోటీలకు కన్వీనర్లు ఎన్ కె లక్ష్మీ కాంతారావు, సంగా ఆంజనేయులు, రాజారత్నం ఉంటారు.

ఫిర్యాదులు స్వీకరించిన అడిషనల్ ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) డి. ప్రసాద్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...బుధవార పేటలో కొందరు యువకులు మత్తు పదార్థాలకు(వైట్నర్ తాగుతూ) అలవాటు పడు తున్నారని చర్యలు తీసు కోవాలని కర్నూలు , బుధవార పేట వాసు లు ఫిర్యాదు చేశారు. నా భర్త నన్ను రెండవ వివాహం చేసుకుని గర్భ సంచి తీసి వేయించి మోసం చేశాడని కర్నూలు వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన చిన్నక్క ఫిర్యాదు చేశారు. నా బైక్ ను కొందరు వ్య క్తులు దొంగ లించారని కర్నూలు బి.క్యాంపు కు చెందిన సాంబశివుడు ఫిర్యాదు చేశారు. ఆడపిల్లలు పుట్టారని, భర్త వేధిస్తున్నారని, మరొక వివాహం చేసుకోవాలని నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పెద్దపాడు గ్రామానికి చెందిన కళావతి ఫిర్యాదు చేశారు. నా భర్త ఉపాధి హామి పథకం క్రింద టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ వివాహేతర సంబంధం ఏర్పరచుకుని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తు న్నారని ఆస్పరి మండలం, గార్లపెంట గ్రామా నికి చెందిన వేదమణి ఫిర్యాదు చేశా రు. స్పందన కార్య క్రమానికి వచ్చిన ఫిర్యా దులన్నింటిపై చట్ట ప్రకా రం వి చారణ జరిపి, బాధితులకు న్యా యం చేస్తా మని, సమస్యలను త్వరితగతిన పరిష్కరి స్తామని ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్‌పి హామీ ఇచ్చారు. డిఎస్‌పి నాగభూషణం, యుగంధర్ బాబు ఉన్నారు.

వినతులు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్‌పి ప్రసాద్

ఇంటి వద్దకే అన్ని పథకాలు

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రజల ఇంటి వద్దకే అన్ని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని 17వ వార్డు కార్పొరేటర్ క్రైప పద్మలతా రెడ్డి అన్నారు. సోమవారం 17 వ వార్డ్ లోని, 40వ సచివాలయ పరిధిలో వైసిపి చేపట్టిన మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇంటింటికి తిరిగి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఇండ్లకు అతికించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని గురించి ప్రజ లకు తెలి పారు. వార్డ్ లీడర్ అక్బర్ , నాగ రాజు, కన్వీనర్లు గృహ సార థులు, కార్య కర్తలు పాల్గొ న్నారు.

ముస్లింలను వేధించిన చరిత్ర చంద్రబాబుది

మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు సరికాదు
అమరావతి ఇసుక పేరుతో ఓ దినపత్రిక విషప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

చంద్రబాబు నాయుడు తన పాలనలో ముస్లింలను వేధించిన చరిత్ర ఆయనకే దక్కుతుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హఫీజ్ ఖాన్ అన్నారు. సోమవారం ఆయన రాయల్ ఫంక్షన్ హాలులోని తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... టిడిపి నేత చంద్రబాబు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పలు విమర్శలకు తెరలేపారన్నారు. ఈ మేరకు తన సొంత పత్రికలను అడ్డుపెట్టుకొని తప్పుడు కథనాలను రాయిస్తున్నారన్నారు. అందులో భాగంగానే అమరావతిలో ఇసుక అక్రమ వ్యాపారం సాగుతుందంటూ అనుకూల పత్రికను అడ్డుపెట్టుకొని ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తూ వార్తలు రాయిస్తున్నారన్నారు. తప్పిచేసిన వారిని ప్రభుత్వం ఎవరిని ఉపేక్షించదన్నారు. వాస్తవాలను మరుగుపరిచి ముస్లిం సోదరులను తప్పు దోవ పట్టించేలా ఈ కథనాలున్నాయన్నారు. గతంలో ముస్లింలపై అక్రమ కేసులు పెట్టి వేధించిన చరిత్ర టిడిపిది ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుది అన్నారు. ఈ విషయాన్ని గమనించి వారిపై అక్రమ కేసులను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎత్తి వేసి ముస్లింలకు అండగా నిలిచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అన్నారు. రాష్ట్రంలో రూ.13 లక్షల కోట్లతో పెట్టుబడులను తెలుసుకొచ్చారని చెప్పారు. రామోజీరావు తన పత్రికలో అసత్య ప్రచారాలను తప్పుడు రాతలను మానుకోవాలన్నారు.

'అప్పర్ భద్ర'పై నోరు మెదపని సిఎం

- సీమ రైతుల ప్రయోజనాలే ముఖ్యం - కేంద్ర మాజీ మంత్రి కోట్ల

ప్రజాశక్తి - నందవరం

'అప్పర్ భద్ర' ప్రాజెక్టుతో రాయలసీమకు అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజల ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలే జగన్‌కు ముఖ్యమని ఎద్దేవా చేశారు. సోమవారం మండలంలోని నాగులదిన్నె గ్రామంలో తుంగభద్ర నది వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్ణాటకలో 'అప్పర్ భద్ర' ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పిస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని తెలిపారు. నీటి విషయంలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. సీమ ప్రయోజనాల కోసం స్పందించాల్సిన ముఖ్యమంత్రి జగన్ మౌనంగా ఉండడం సరికాదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రంపై ఒత్తిడి పెంచి 'అప్పర్ భద్ర' నిర్మాణాన్ని నిలిపేసి రాయలసీమ ప్రాంత ప్రజలు, రైతుల ప్రయోజనాలను కాపాడుకుంటామని తెలిపారు. ప్రజలు జగన్‌ను నమ్మే స్థితిలో లేరని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ కె.పార్థసారథి రెడ్డి, టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కెవి.కృష్ణారెడ్డి, కనకవీడు పరమేశ్వర రెడ్డి, కదిరికోట ఆదెన్న, జి.అల్తాఫ్, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, మాచాని శివకుమార్, బూదూరు రాఘవేంద్ర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మండల నాయకులు ముగతి వీరారెడ్డి, సోమల గూడూరు కమలనాభరెడ్డి, జోహారాపురం సంజీవరెడ్డి, గంగవరం విరుపాక్షి రెడ్డి, రాయచోటి సుధాకర్ రెడ్డి, మారెప్ప, కనకవీడు పెద్ద ఈరన్న, నాగలదిన్నె సత్యన్న, గోనెగండ్ల మండలం నాయకులు అగ్రహారం పార్వతమ్మ, మాజీ సర్పంచులు బోయ రంగముని, సి.ఈరన్న, మాజీ ఎంపిటిసి వెంకట్ రాముడు ఉన్నారు.

కొండను తొలగించేందుకు తగిన చర్యలు

- నరసింగప్ప కొండను పరిశీలించిన జిల్లాస్థాయి అధికారులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

కొండను పరిశీలిస్తున్న అధికారులు

గోనెగండ్ల ఎస్సీ కాలనీలో ఉన్న నరసింగప్ప కొండను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎండ వేడిమికి చీలి పగుళ్ల ఏర్పడిన కొండను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.నాగిని, మైనింగ్ జుయాలజిస్టు వెంకటేశ్వరరావు, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ నగేష్, ఎస్ఐ తిమ్మారెడ్డితో కలిసి పరిశీలించారు. కొండకు ఏర్పడిన చీలికల గురించి కొండ ముందున్న ఇళ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించారు. అనంతరం కొండ ముందున్న ఇళ్ల యజమానులు, స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమస్యను కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు తెలియజేశామని, వారు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు నిపుణులైన సిబ్బందిని పంపిస్తారని తెలిపారు. అంతవరకు కొండ సమీపంలో ఉన్న ఇళ్ల ప్రజలందరికీ స్థానిక హరిజనవాడ పాఠశాలలో బస ఏర్పాటు చేశామని, తమ బంధువులు లేదా తెలిసిన వారి ఇళ్లలో గాని ఉండాలని సూచించారు. కొండను సురక్షితంగా తొలగించిన తర్వాత తిరిగి ఇళ్లకు చేరుకోవచ్చని తెలిపారు. త్వరలోనే నిపుణులను రప్పించి, అవసరమైతే ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బందిని సంప్రదించి సమీపంలోని ప్రజలకు నష్టం లేకుండా కొండను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికులు మునెప్ప, అడ్వకేట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పట్టణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు తెలిపారు. సోమవారం పట్టణాభివృద్ధిలో భాగంగా పట్టణంలోని శివన్న నగర్‌లో నాయీ బ్రహ్మణ కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, డిఇఇ మనోహర్ రెడ్డి, ఎఇ ప్రవీణ్ కుమార్ రెడ్డి, హౌసింగ్ ఎఇ ప్రసాద్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ యుకె.రాజశేఖర్, పట్టణ అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, కౌన్సిలర్లు అమాన్, డిష్ కేశవరెడ్డి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

మరోసారి గ్రూపు తగాదాలు బహిర్గతం

- వైకుంఠం మల్లికార్జున పుట్టినరోజు వేడుకల్లో బహిర్గతమైన విభేదాలు
- కోట్ల సుజాతమ్మకు వ్యతిరేకంగా ఏకమైన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు టిడిపి నేతల్లో గ్రూపు తగాదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ఇందుకు టిడిపి ఆలూరు మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి పుట్టినరోజు వేడుకలు వేదికయ్యాయి. టిడిపిలో అందరూ ఐకమత్యంగా ఉంటామని నేతలు బహిరంగంగా చెబుతున్నా ఆచరణలో భిన్నంగా వ్యవహరిస్తున్నారు.

పట్టణంలో వైకుంఠం మల్లికార్జున తన స్వగృహంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ మినహా మిగిలిన నేతలు హాజరయ్యారు. ఈ పరిణామాన్ని గమనిస్తే కోట్ల సుజాతమ్మకు వ్యతిరేకంగా టిడిపి నియోజకవర్గ నేతలు ఏకమయ్యారన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ వేడుకలకు టిడిపి మాజీ ఇన్‌చార్జీ వీరభద్రగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు కీర్తిశేషులు కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు కుమార్తె బొజ్జమ్మ హాజరయ్యారు.

సుజాతమ్మతో సంబంధాలు అంతంతమాత్రమే

టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మతో మొదటి నుంచి మాజీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్, కప్పట్రాళ్ల బొజ్జమ్మకు సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కోట్ల సుజాతమ్మ గెలుపునకు వీరభద్రగౌడ్ సహకరించలేదనే విమర్శలు బహిరంగంగానే వినిపించాయి. ఎన్నికల అనంతరం ఎక్కడా వీరభద్రగౌడ్ టిడిపి కార్యాలయాల్లో సుజాతమ్మతో కలిసి పాల్గొనలేదు. టిడిపి అధినేత చంద్రబాబు జిల్లా పర్యటన సందర్భంగా ఆస్పరిలో వీరభద్రగౌడ్ వర్గీయుల కార్లపై ఉన్న వీరభద్రగౌడ్ జెండాలు, స్టిక్కర్లు తొలగించడం వివాదంగా మారింది. కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు హత్య కేసులో కోట్ల కుటుంబం హస్తం ఉందనే కారణంతో మొదటి నుంచి సుజాతమ్మ నాయకత్వాన్ని కప్పట్రాళ్ల బొజ్జమ్మ వ్యతిరేకిస్తూ ఉన్నారు. 2019 ఎన్నికల్లో సుజాతమ్మకు సహకరించలేదనే విషయం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. వైకుంఠం మల్లికార్జున చౌదరి మొదట్లో సఖ్యతగా ఉన్నా కొంతకాలంగా దూరంగా ఉంటూ వస్తున్నారు.

ఐక్యం కాకపోతే మరోసారి నష్టం

ఆలూరు టిడిపిలో నేతలు ఐక్యం కాకపోతే మరోసారి నష్టం తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలోని టిడిపి నేతల అంతర్గత పోరు వల్ల 1999 ఎన్నికల తర్వాత ఒక్కసారి కూడా టిడిపి అభ్యర్థులు విజయం సాధించలేదు. ప్రతి ఎన్నికల్లో గ్రూపు తగాదాల బహిర్గతంతో అభ్యర్థులు ఓటమిని చవి చూస్తున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం పాదయాత్ర'లోనైనా నియోజకవర్గ పరిస్థితిని చక్కదిద్దుతారో లేదో వేచి చూడాలి.

హాజరయిన సుజాతమ్మ వ్యతిరేక టిడిపి నాయకులు

ఎన్నికల వేళ పుట్టినరోజు వేడుకల సందడి

- ఆర్భాటంగా వైకుంఠం మల్లికార్జున పుట్టినరోజు

ప్రజాశక్తి-ఆలూరు

అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది గడువు ఉండడంతో రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకల సందడి జోరందుకుంది. సోమవారం పట్టణంలో టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగృహంలో ఆర్భాటంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వైకుంఠం అభిమానులు వచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. గతంలో వైకుంఠం మల్లికార్జున పుట్టినరోజు వేడుకలకు అంతంతమాత్రంగానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవారు. ఈ ఏడాది భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. వైకుంఠం మల్లికార్జున చౌదరికి ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోతే ఎమ్మెల్సీ సీటు ఇస్తాననిటిడిపి అధిష్టానం కూడా భరోసా ఇచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి తన వంతుగా కృషి చేసేందుకు అన్ని మండల కేంద్రాల్లోనూ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రక్త దానం, మహిళలకు చీరలు, భోజన కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి నేతలు మాజీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్, మాజీ జడ్‌పిటిసిలు దేవేంద్రప్ప, బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, సర్పంచి లక్ష్మన్న, భూపాల్ చౌదరి, అనిల్, వలీ, ప్రవీణ్, షేక్షావలీ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మల్లికార్జున చౌదరి

ఘనంగా సీతారామిరెడ్డి పుట్టినరోజు

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి నాయకులు వై.సీతారామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో ఫల, పుష్ప, క్షీరాభిషేకాలు నిర్వహించారు. మహా రుద్రాభిషేకం చేయించారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ నాయకులు విశ్వనాథ్ రెడ్డిలు రామలింగేశ్వర స్వామికి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి రాఘవేంద్ర సర్కిల్ చేరుకుని వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సందడి మధ్య కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకొంటూ బాణసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. చిలకలడోణ గ్రామ సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినుల మధ్య కేక్ కట్ చేశారు. తుంగభద్ర నదీతీరంలో ఆడిటర్ శంకర్ ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, చెట్నిహల్లి సర్పంచి అంజిని, ఎంపిటిసిలు రామాంజనేయులు, వెంకటేష్ శెట్టి, ఉప సర్పంచి వీరనాగప్ప, నాయకులు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

రాఘవేంద్ర సర్కిల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

తహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్ బాధ్యతలు

దేవనకొండ : తహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు తహశీల్దార్‌గా పని చేస్తూ బదిలీపై దేవనకొండకు వచ్చారు. గత కొన్ని నెలలుగా ఇన్‌ఛార్జీ తహశీల్దార్‌గా పని చేసిన సుదర్శనం తిరిగి డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. తహశీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ... రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగనన్న' : వైసిపి

చిప్పగిరి : మండలంలోని 13 పంచాయతీల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు 'మా నమ్మకం నువ్వే జగనన్న' ఉత్సాహంగా సాగుతోందని వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. సోమవారం ఆయా గ్రామాల వైసిపి ప్రజా ప్రతినిధులతో కార్యక్రమం ఎలా జరుగుతుందని సమాచారం తెలుసుకున్నారు. గుమ్మనూరులోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న'ను ప్రతి గ్రామంలోనూ చేపట్టామన్నారు. మంచి స్పందన లభిస్తోందన్నారు. శ్రీధర్, అజయ్, బాలాజీ, నారి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి : గ్రామస్తులు

నందవరం : మాచాపురం గ్రామంలో గత 8 నెలలుగా తాగునీటి సమస్య ఉందని, సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయడం లేదని మాజీ సర్పంచి ఖాసీం వలీ, ఎల్ఎల్‌సి మాజీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దాదాపు గత 8 నెలలుగా హరిజన వాడ, మాలగేరి, పింజరి గేరిలో తాగునీరు సరఫరా నిలిచి పోయిందని తెలిపారు. తాగునీటి సమస్యను కార్యదర్శి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా 'నీరు వదలం ఎవరికి చెప్పుకొంటారో, చెప్పుకొండ'ని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారన్నారు. తమ పాలనలో తాగునీటి కోసం బడేసాబ్ కుంట నుంచి పంచాయతీ ఆవరణలోని ఒహెచ్ఎస్ వాటర్ ట్యాంకు నుంచి నీటిని సరఫరా చేసేవారని తెలిపారు. టిడిపి నాయకులు దేవ సహాయం, శ్రీనివాసులు. ఆగోలి దేవేంద్ర, చిన్నన్న, భూపతి, చిన్న రాజు, నాగార్జున పాల్గొన్నారు.

ఇంటింటికీ 'జగనన్న నమ్మకం'

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - నందవరం

సంక్షేమ పథకాల లబ్ధి వివరిస్తూ గడపగడపకు వెళ్లినా, గత టిడిపి ప్రభుత్వం, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం చేసినది వివరించి భవిష్యత్తు గురించి వాకబు చేసినా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. సోమవారం నందవరంలో 'జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం' నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులతో కలిసి ప్రజల ఇళ్ల వద్దకెళ్లి గత టిడిపి, ప్రస్తుత వైసిపి పాలనలోని తేడాలను వివరించారు. లక్ష్మీ కాంత్ రెడ్డి, మండల కన్వీనర్ శివప్ప గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చాంద్ బాషా పాల్గొన్నారు. **కౌతాళం**లో వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఉప సర్పంచి తిక్కయ్య, చౌదరి బసవరాజు, వెంకటరామరాజు, అబ్దుల్ సమద్, హుసేని వహీద్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** మండలంలోని ఎర్రకోట గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం' నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఏ విధంగా పరిపాలన సాగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. **ఆదోని** పట్టణంలోని 31వ వార్డులోని ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించారు. యాదవ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, వైసిపి వార్డు ఇన్‌ఛార్జీ రమేష్ యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సహకారంతో ఆదోనిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. వైసిపి నాయకులు జైపాల్, సమీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని మాధవరం, చెట్నేహళ్లి గ్రామాల్లో మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు. సౌళ్లహళి గ్రామంలో సర్పంచి రాధ, ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.

నందవరంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట

ఆదోనిలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న రమేష్ యాదవ్

కౌతాళం

దళితులకు శ్మశాన స్థలం కేటాయించండి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆదోని

మనిషి మృతి చెందితే పూడ్చేందుకు శ్మశాన వాటికలో స్థలం లేదని, సమస్యను పరిష్కరించ కుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కెవిపిఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని సంతేకుడ్లూరు గ్రామంలో దళితులకు శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని సోమవారం స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప మాట్లాడారు. శ్మశాన వాటికలో దళితులకు కొద్దిపాటి స్థలం కేటాయించడంతో పూడ్చిన స్థలంలోనే మళ్లీ తవ్వి ఖననం చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. గ్రామానికి దగ్గరలోనే ప్రభుత్వ స్థలం ఉందని, దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దళితుల కోసం ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ స్పందిస్తూ... త్వరలోనే ఆ స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మద్దతుగా జనసేన నాయకులు తాహెర్ వలీ, కెవిపిఎస్ గ్రామ అధ్యక్షులు పరమేష్, గ్రామ కమిటీ సభ్యులు మదిరె వీరేష్, భీమేష్, మహారాజ్, చిన్న బంగారి, నాగేంద్ర, గాది, రంగప్ప, శ్యామ్, అల్లప్ప, భూపతి, పెద్ద సిద్ధ, శంకర్ ఉన్నారు.

జాతీయ స్థాయిలో మెరిసిన వందగల్లు విద్యార్థినులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మండలంలోని వందగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటారు. 9వ తరగతి చదువుతున్న లంక సుజాత, తుంబిగనూరు హుస్సేనమ్మలు మార్చి 8న నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఆంధ్రప్రదేశ్ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల త్రోబాల్ జట్టు ఎంపిక పోటీల్లో జిల్లా నుంచి ఎంపికయ్యారు. మార్చి 28, 29, 30న చత్తీస్‌ఘడ్ రాష్ట్రం భిలాయిలో జరిగిన 30వ జాతీయస్థాయి సబ్ జూనియర్ త్రోబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు, వెస్ట్ బెంగాల్, కర్ణాటక జట్టుపై గెలిచి సెమీ ఫైనల్‌కు చేరారు. సెమీ ఫైనల్‌లో హర్యానాపై పరాజయం పొంది మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థినులను ఎంఇఒ మొయినుద్దీన్, ప్రధానోపాధ్యాయులు యోగ లింగమూర్తి, వ్యాయమ ఉపాధ్యాయుడు చెన్నయ్య సోమవారం అభినందించారు.

వేలం పాట తరహాలో

విద్యుత్ బిల్లులు పెంచడం జగన్‌కే చెల్లింది

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

పాదయాత్రతో విద్యుత్ చార్జీలు పెంచబోమని మాట ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వేలం పాట తరహాలో విద్యుత్ బిల్లులు పెంచుతూనే ఉన్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఎడిఇ విశ్వశాంతి స్వరూప్, ఎఇ గోవిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి వారసుడుగా 'మాట తప్పను. మడమ తిప్పన'ని చెప్పి నాడు ఇచ్చిన హామీని విస్మరించి, నాలుగేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులను ఏడు సార్లు పెంచిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. రాజశేఖర్ రెడ్డి కుమారుడని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఇలా మోసం చేస్తావా అని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల కారణంగా పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి, నాయకులు కృష్ణ మోహన్ రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, హనుమంతు, వట్టేప్ప గారి నరసింహా పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని టిడిపి కార్యాలయం నుంచి తిమ్మారెడ్డి బస్టాండ్ వరకు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు. టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, నాయకులు రంగస్వామి నాయుడు, రంగన్న, బుద్దారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్, శేషి రెడ్డి, అయ్యన్న, మమ్మద్, మాబాష, వీరేష్, తిమ్మప్ప, ఐసి.రామకృష్ణ, ఆరేకల్ రామకృష్ణ, బాలాజీ, శ్రీనివాస్ ఆచారి, చాంద్, సోమన్న, కృష్ణ మోహన్, తిమ్మప్ప, నాగరాజ్, సాధిక బేగం, ఆంజనేయ, బజారప్ప, సుధాకర్, నరసప్ప, సోము, శంకర్ రెడ్డి, ఉరుకుంద పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎడిఇ కార్యాలయం దగ్గర నిరసన చేపట్టారు. టిడిపి నాయకులు సుందర్ రాజు, దయాసాగర్, రంగస్వామి గౌడ్, మధుబాబు, మాబు, కొండయ్య చౌదరి, రామకృష్ణ పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని సబ్ స్టేషన్ ముందు టిడిపి నాయకులు బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన ఆందోళన చేపట్టారు. టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు. **నందవరం** టిడిపి కార్యాలయం నుంచి సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇ రవీంద్రకు వినతిపత్రం అందించారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఖాసీం వలీ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవ రావు దేశాయి, కన్వీనర్ చిన్న రాముడు, నాయకులు ధర్మపురం గోపాల్, రైస్ మిల్ నారాయణరెడ్డి, దావీదు, గజేంద్ర రెడ్డి, పెద్ద రాముడు, ఐ టిడిపి నాయకులు వీరేష్, జబ్బార్, పూలచింత షరీఫ్, మస్తాన్, వడ్డే గోపాల్, బోయ వీరేష్, విజయ్ పాల్గొన్నారు. **దేవనకొండ** విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, టిడిపి మండల సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాలు, నాయకులు ఉచ్చీరప్ప, మల్లయ్య, డీలర్ బండ్లయ్య, తెలుగు యువత అధ్యక్షులు రాజాసాహెబ్, టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, రాజశేఖర్ గౌడ్, సర్పంచులు రామప్ప, మహేశ్వర రెడ్డి, భాస్కర్, ఎంపిటిసి తిమ్మప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య, మండల అధ్యక్షులు బాలు, ఐటిడిపి మండల అధ్యక్షులు రామాంజనేయులు, సుభాన్, బండగట్టు సుంకన్న, నరసన్న, ఈదన్న, వెంకట రెడ్డి, నాగేష్, రాముడు, తిమ్మప్ప పాల్గొన్నారు. **ఆలూరు**లో టిడిపి మండల కన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయానికి చేరుకొని నిరసన చేపట్టారు. విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య ఫెల్ కార్యదర్శి నారాయణ, వాల్మీకి సాధికారిత కమిటీ జిల్లా అధ్యక్షులు భాస్కర్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర, జిల్లా నాయకులు నరసప్ప, నాగరాజు, ఈరన్న, మండల నాయకులు ముద్ద రంగ, గూళ్యం రామాంజి, శివ, జిలాని, వెంకటేష్, రాము, మహేష్, హనుమప్ప, రమేష్, రంగన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. నాయకులు నజీర్ సాహెబ్, ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, కృష్ణమ నాయుడు, బేతాళబడేసా, ప్రభుదాస్ పాల్గొన్నారు. **కౌతాళం**లో మండల టిడిపి సీనియర్ నాయకులు ఉళిగయ్య, దర్గ మౌలా, సిద్దప్ప, రాజు, నాగేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

మంత్రాలయంలో వినతిపత్రం అందజేస్తున్న తిక్కారెడ్డి

ఆదోనిలో ప్రదర్శన చేపడుతున్న టిడిపి నాయకులు

ఎమ్మిగనూరులో ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

నందవరంలో ర్యాలీగా వస్తున్న నాయకులు

దేవనకొండలో వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

ఆలూరులో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గోనెగండ్లలో

కౌతాళంలో నిరసన తెలియజేస్తున్న నాయకులు

IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE : KURNOOL
I.A. 42/ 2023 IN O.S. 77/2023
Gunnamanthi Lakshmi devi. ...Petitioner
V/s
Attuluru Vinay Kumar S/o Ramaswamy, 38 years, Hindu, Business, H.No.51-14-7A, Bellary Road, Kurnool. ...Respondent
SUMMONS TO RESPONDENT
అర్జీదారులు నీ యొక్క స్థిరాస్థిని జప్తికోరి పై అర్జీదాఖలు చేసియున్నది. నీకు ఎలాంటి ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 14-6-2023వ తేది ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించబడును.
BY ORDER OF THE COURT)
వాయిదా తేది : 14-06-2023
T.ESWAR BABU,
ADVOCATE, KURNOOL
CELL : 94402 91045

IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE : KURNOOL
O.S. 77/2023
Gunnamanthi Lakshmi devi. ...Plaintiff
V/s
Attuluru Vinay Kumar S/o Ramaswamy, 38 years, Hindu, Business, H.No.51-14-7A, Bellary Road, Kurnool. ...Defendant
SUMMONS TO DEFENDANT
వాది తన ప్రాంసరు బాకీ రాబట్టు కొనుటకు నీపై కోర్టులో పై దావా దాఖలు చేసియున్నది. నీకు ఎలాంటి ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 14-6-2023వ తేది ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించ బడును.
BY ORDER OF THE COURT)
వాయిదా తేది : 14-06-2023
T.ESWAR BABU,
ADVOCATE, KURNOOL
CELL : 94402 91045

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 49/2022
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్
వర్సెస్
B.Sreerama Chandrudu (Died) By Lrs 1to 3 మరియు 9 ఇతరులు
.... అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి 9 గురికి నోటీసులు
1) B. Murali Krishnudu
2) B.Nanda Kishore
3) B.Mahesh
No. 1 to 3 are sons of late B.Sreerama Chandrudu R/o D.No.28-790-188, MIG -II APHB Colony, Nandyal.
4) B.Rajinamma W/o S.J.P S.P.J. Raj Kumar Hostel Walfare Officer, Govt SW Girls Hostel Near Collecctor Office, Kurnool.
5) A.Lakshmi Sankaraiah s/o Venkateswarlu, Hostel Walfare Officer, Govt SW Boys Hostel Allagadda, (M), Nandyal (Dt).
6) T.Bhaskar s/o T.P.Lakshmanna, Hostel Walfare Officer, Govt SW Boys Hostel, Kodumuru (M), Kurnool (Dist).
7) M.Naga Maddaiah S/o Rayappa, Hostel Walfare Officer, Govt SW Boys Hostel, Pagidyala.
8) M.Khaja Hussain S/o M.Chinna Fakruddin, Hostel Walfare Officer, Govt SW Boys Hostel, Chinna Vangali, Kurnool Dist.
9) B.Raju S/o B.Jayanna, Assistant social welfare officer, social welfare officer department, Velpanuru (V), Velugodu (M), Nandyal (Dt).
...అపోనెంట్స్
డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 23,62,850/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 9 వ అపోనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 18-04-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

వైరస్ తెగులుతో దిగుబడి తగిన బొప్పాయి పంట

ఐసిడిఎస్ ప్రాజెక్టుల కుదింపును విరమించుకోవాలి

- కోవెలకుంట్ల, నంద్యాల రూరల్ ప్రాజెక్టులను కొనసాగించాలి
- సిఐటియు నేతలు డిమాండ్
- కలెక్టరేట్ ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా

కలెక్టరేట్ ఆవరణలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఐసిడిఎస్ ప్రాజెక్టుల కుదింపును ఉపసంహరించు కోవాలని, కోవెలకుంట్ల, నంద్యాల రూరల్ ప్రాజెక్టులను కొనసాగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు కెఎండి గౌస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మలమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట లక్ష్మమ్మలు డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టల ఎత్తివేతను నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్‌లోని ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఎనిమిది ప్రాజెక్టులు 30 ఏళ్లుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో రెండు ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేస్తూ వాటి పరిధిలో పని చేసే అంగన్వాడీ వర్కర్లను, హెల్పర్స్‌ను ఆరు ప్రాజెక్టులలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. దీంతో అంగన్వాడీ వర్కర్స్‌కే కాక చిన్నపిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావని తెలిపారు. ప్రాజెక్టుల కుదింపు వల్ల అంగన్వాడీ వర్కర్లు సైతం ఇతర గ్రామాలకు వెళ్లడానికి ఆటోల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికే 2015 సంవత్సరం నుండి అంగన్వాడీ వర్కర్స్‌కు టిఎ, డిఎలు లేవని, ఈ మార్పు వల్ల నెలకు కనీసం మూడు వేల రూపాయల చేతి నుంచి పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటు చూసినా అంగన్వాడి వర్కర్స్ తీవ్ర ఇబ్బందులతో ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 8 ప్రాజెక్టులను తిరిగి కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ప్రాజెక్టులో 300 సెంటర్లను ఏర్పాటు చేయడం వల్ల పర్యవేక్షణ లోపం కూడా జరుగుతుందని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రాజెక్టులకు కుదింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కు, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు సరస్వతి దేవి, నస్రుమ్, పుల్లమ్మ, మహాలక్ష్మి, సుజాత, సువర్ణ, భాగ్యలక్ష్మి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొప్పాయి ధర పతనం

- రూ.18 వేల నుంచి రూ.8 వేలకు తగ్గిన టన్ను - ఆందోళనలో రైతన్నలు

ప్రజాశక్తి - రుద్రవరం

వాహనాలకు బొప్పాయి కాయలు నింపుతున్న కూలీలు

ప్రతి ఏడాది రైతులు ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోతూనే ఉన్నారు. ఇటీవల కురిసన అకాల వర్షాల కారణంగా రైతులు సాగు చేసిన వివిధ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని ఆలమూరు, నరసాపురం, రుద్రవరం, రెడ్డిపల్లె తదితర గ్రామాల్లో రైతులు దాదాపు 200 ఎకరాల్లో బొప్పాయి పంట సాగు చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంటకు వైరస్ తెగులు సోకి కాయలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. బొప్పాయి టన్ను ధర రూ.18,000 వేల రూపాయల నుంచి రూ.8 వేలకు పడిపోయింది. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ధర బాగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాలకు పంటను కొనుగోలు చేసి తీసుకు వెళ్లేవారు. ప్రస్తుతం పంట నాణ్యత లేకపోవడంతో వ్యాపారులు స్థానికంగానే కొనుగోలు చేసి విక్రయించుకుంటున్నారు. అకాల వర్షాల కారణంగా చెట్లు విరిగిపోవడమే కాకుండా వైరస్ సోకి మంచి దిగుబడులపై ప్రభావం చూపుతోంది. పంట దిగుబడి, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులకు నష్టాలు మిగులు తున్నాయి. అకాల వర్షాలతో నష్టపోయిన బొప్పాయి పంటకు నష్టపరిహారం అందేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు

- పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు పాల్పడినా, వారికి ఎవరైనా సహకరించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె.రఘు వీర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఎస్పిజీ స్కూల్, గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, గెలివి స్కూల్, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్, మున్సిపల్ హైస్కూల్, ఎన్‌జిఒస్ కాలనీలోని పలు పరీక్ష కేంద్రాలను ఎస్‌పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 125 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, అన్నీ పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్లు, ప్రతి సర్కిల్ పరిధిలో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్‌ను నియమించామని చెప్పారు. కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏదైనా పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9154987020, 9154980852 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

ఎన్‌జిఒస్ కాలనీలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి బయటకు వస్తున్న ఎస్‌పి

ఆస్తి తీసుకుని.. అన్నం పెట్టడం లేదు..

- జిల్లా ఎస్‌పికి వృద్ధుడి మొర

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'నా కొడుకు నా ఆస్తిని మొత్తం తీసుకుని అన్నం పెట్టడం లేదు.. ఇంటి నుంచి గెంటి వేశాడు.. నాకు న్యాయం చేయండి' అంటూ సంజామల మండలం పేరుసోమల గ్రామానికి చెందిన ఎస్.శేఖర్ జిల్లా ఎస్పీ ఎదుట కన్నీటి పర్యంతమయ్యాడు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 60 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. సంబంధిత అధికారులతో జిల్లా ఎస్‌పి స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కువగా సివిల్, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులపై మొదలగు ఫిర్యాదులు అందాయని తెలిపారు. స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం దేవస్థానం వారు భోజన వసతి ఏర్పాటు చేశారు.

ఫిర్యాదులలో కొన్ని :

- 'నేను 5 ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట వేశాను. నా పంట పక్కన జియో టవర్ ఉంది. జియో టవర్ నుంచి తీగల వలన నిప్పులు రాలి జియో టవర్ కింద ఉన్న గడ్డి అంటుకుని పక్కనే ఉన్న నా జొన్న పంట సుమారు నాలుగు ఎకరాలు కాలిపోయింది. నాకు న్యాయం చేయండి' అంటూ తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన గోరుకంటి మహేంద్ర ఫిర్యాదు చేశాడు.
- 'ఉద్యోగం ఇప్పిస్తానని కరుణాకర్, రంగమ్మ, సోమశేఖర్‌లు రూ.15 లక్షలు డబ్బులు తీసుకున్నారు. ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారు. నాకు న్యాయం చేయండి' అని పివి ఉదయ్ కుమార్, టి.రఘురాముడు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దిశా డిఎస్‌పి మారుతి రావ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ దస్తగిరిబాబు, దిశా ఎస్ఐ కల్పన తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పెంచిన విద్యుత్తు చార్జీలను తక్షణమే తగ్గించాలని టిడిపి నంద్యాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ సోమవారం నంద్యాల పట్టణంలోని విశ్వనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి, యువనేత ఫిరోజ్ ఆధ్వర్యంలో నాయకులు భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేదోడి నడ్డి విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల పెరుగుదలతో పరోక్షంగా అనేరకాలుగా ధరలు పెరిగి సామాన్యుడి బతుకు దుర్భరం అయిందన్నారు. సంక్షేమం పేరుతో ఒక్క రూపాయి ఇస్తూ 100 రూపాయలు ప్రజల జేబులకు జగన్ రెడ్డి **(మిగతా 6వ పేజీలో...)**

విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా, ఫిరోజ్ తదితరులు

రంజాన్ వేళలు

మంగళవారం
ఇఫ్తార్ : 6 : 37
బుధవారం

జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలందరికీ కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వైసిపి నాయకులు, 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి, యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ఆరవ వార్డులోని గౌండావీధి, నాయీబ్రాహ్మణ వీధులలో మెంబర్ కుమ్మరి సురేష్ బాబు, వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్లి 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు రావాలంటే మరొకరు మృతి చెందితే గాని కొత్తగా వచ్చేది కాదన్నారు. నేడు అలా కాకుండా అర్హులైన వారందరికీ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గోరెసా, కార్తీక్, నాగేష్, సచివాలయ కన్వీనర్ రాజేశ్వరి, వాలంటీర్స్ వెంకటేష్ గౌడ్, ఖాదర్, సుమంత్, గృహ సారథులు బుజ్జమ్మ, కనీష్ ఫాతీమా, వెంకటేశ్వరి, సంజీవ ఆచారి, జరీనాభి పాల్గొన్నారు.

పెరిగిన పేదోడి జీవన ప్రమాణాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

వైసిపి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి మెరుగైన సేవలు అందించటం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెరిగాయని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వమించారు. ఇంటింటికి వెళ్లి గత ప్రభుత్వానికి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, నంద్యాల మండల ఎంపిపి శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరం, మండల కన్వీనర్ బసవేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచి సంకల రమణమ్మ, ఎంపిటిసి గుమ్మిత రామలక్ష్మమ్మ, వైసిపి నాయకులు శంకర్ రెడ్డి, శ్రీరాములు, మద్దిలేటి, వెంకటసుబ్బయ్య, చిన్న రామ కృష్ణారెడ్డి, పెద్ద రామకృష్ణారెడ్డి, శివరాం రెడ్డి, పుల్లారెడ్డి, భూమా వెంకట కృష్ణారెడ్డి, గొంగటి శేసిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పథకాలను నిర్వీర్యం చేయొద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రభుత్వం అందించే పథకాలను అధికారులు నిర్వీర్యం చేయవద్దని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పొదుపు భవనంలో ఎంపిపి మానస వీణ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. మండలంలోని అన్ని శాఖల అధికారులతో జరుగుతున్న అభివద్ధి, చేయాల్సిన పనుల మీద ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం సభ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం ఏమేరకు చేశారో అధికారులు నివేదికలో ఇవ్వాలన్నారు. అధికారులు విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ రామయ్య, మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మి దేవి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, కుర్ణీ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మేటికల శ్యామల దేవి, మార్కెట్ మార్కెట్ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పట్టణ సర్పంచి ఈసారి ఎల్లమ్మ, తహశీల్దార్ శ్రీనివాస గౌడ్, ఎంఇఒ స్వరూప రాణి, ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఉమాకాంత్ రెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఇంజినీర్ వెంకటరమణ, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

స్మశాన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రుద్రవరం

మాల స్మశాన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాల స్మశాన కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోసుల ఇస్సాక్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి బాల మద్దయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాల స్మశాన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాల్లో మాలలు బేగరులు, స్మశాన కార్మికులుగా పని చేస్తున్నారన్నారు. తరతరాలుగా ఇదే వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వాలు వీరికి సరైన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఇతరులకు ప్రభుత్వం నవ రత్నాల పేరుతో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటుందని, మాల స్మశాన కార్మికులను మాత్రం గుర్తించడం లేదన్నారు. మాల స్మశాన కార్మికులకు ప్రభుత్వంచే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి పెన్షన్లు, గౌరవ వేతనం ఏర్పాటు చేయాలన్నారు. చాలా గ్రామాల్లో మాలలకు స్మశాన స్థలం లేదని, చనిపోయిన వారిని తీసుకువెళ్లేందుకు సరైన దారి కూడా లేదన్నారు. జీవో నెంబర్ 1235 ప్రకారం స్థలం దారి ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిలేని వారికి భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని, కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యం కల్పించాలన్నారు. మండల అధ్యక్షులు వెంకటయ్య, కోశాధికారి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సిలిండర్లతో శవయాత్ర నిరసన

- పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి : ఎపి మహిళా సమాఖ్య

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

పెంచిన వంటగ్యాస్ ధర తగ్గించాలని ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్‌లో ఉన్న సిపిఐ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు గ్యాస్ సిలిండర్లతో శవయాత్ర చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాపాలన చేస్తున్నామని గొప్పలు చెప్పుతూ వంటగ్యాస్, నిత్యావసర ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ సబ్సిడీ తీసేసి ప్రజలకు సిలిండర్ ధర రూ.500లకే ఇస్తున్నారని, ఎపి రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సుగుణమ్మ, నారాయణమ్మ, లక్ష్మీదేవమ్మ, సిపిఐ, వ్యకాసం నాయకులు పాల్గొన్నారు.

సిలిండర్లతో శవయాత్ర చేస్తున్న మహిళలు

రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన సీనియర్ ఎద్దుల రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ఆళ్లగడ్డ మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో నంద్యాల, కడప కర్నూల్ జిల్లాలకు చెందిన 6 జతల ఎద్దులు పాల్గొన్నాయి. విజేతలకు నగదు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి చెన్నప్ప, నాయకులు జంగా పెద్ద పుల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మదర్ సాహెబ్, లక్ష్మి కాంత్ రెడ్డి, రవి, రామస్వామి, పలువురు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు కృషి

ప్రజాశక్తి - శిరివెళ్ల : మండలంలోని వెంకటాపురం గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు, ప్రజల అరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచి కంధుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెంకటాపురం గ్రామంలో పారిశుధ్య కార్మికులతో శానిటేషన్ పనులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ వీధులలో డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేసి మురికి నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి దోమల నిర్మూలన కోసం బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎంపిడివో సుబ్బ రాజు, తహశీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్‌లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడారు. కార్యక్రమంలో ఎపిఒ గంగన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు లాల్ బీ, అంజలీ దేవి, దస్తగిరి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య'కు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం కింద నిరాదరణకు గురైన అర్హులైన బాలబాలికలు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్పటివరకు జిల్లాలో 12,000 మంది అనాధ పిల్లలను గుర్తించామని, వారికి అవసరమైన ధ్రువపత్రాలు జారీ చేయాలని తహశీల్దార్లు, ఎంపీడీవోలను కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, మరణ ధృవీకరణపత్రం, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు జతపరచి సంబంధిత సిడిపిఒ కార్యాలయాల్లో ఇవ్వాలని పేర్కొన్నారు.

సానుకూలంగా స్పందించండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలపై సానుకూలంగా స్పందిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఒ పుల్లయ్య, ఇతర జిల్లా ఉన్నతాధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం నుండి స్పందన గ్రీవెన్స్‌కు సంబంధించి 43 దరఖాస్తులు ఓపెన్ చేయలేదని, స్పందన లాగిన్ కింది స్థాయి సిబ్బందికి డెలిగేట్ చేయకుండా సంబంధిత అధికారులే స్వయంగా లాగిన్ అయి పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. మొత్తం 152 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి విజయం తథ్యమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్‌ల కోఆర్డినేటర్ బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డిని కొండపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యంలు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో మాజీ ఎమ్మెల్యే ఒంగోలు పార్లమెంటులో టిడిపి పరిస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు వైసీపీని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువదళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తున్నట్లు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే బిసిని కలిసిన ఒంగోలు జిల్లా కొండపి ఎమ్మెల్యే

మళ్లీ ఎమ్మెల్యే కావాలని లేదు

ఎమ్మెల్యే ఆర్థర్

వైఎస్ఆర్ ఆసర మెగా చెక్కును మహిళకు అందచేస్తున్న ఎమ్మెల్యేఆర్థర్

శిరివెళ్ల : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పగిడ్యాల

మరోసారి ఎమ్మెల్యే కావాలని ఆశ లేదని, ఇప్పటికే నష్టపోయానని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం మండల కేంద్రం పగిడ్యాలలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరై, రూ. 27కోట్ల 29 లక్షల 82 వేల 829 చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ తాను మరల ఎమ్మెల్యే కావాలని అనుకోవడంలేదని ఉన్నంతవరకు సేవ చేస్తానన్నారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి మాట్లాడతూ జగనన్న మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని అన్నారు. మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి ఎంతో తేడా ఉందన్నారు. ఎంపిపి మండ్ల మలేశ్వరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సగినేల వెంకటరమణ మాట్లాడుతూ గత ప్రభుత్వల మాట నీటిమీ రాతలాంటివన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పుల్యాల దివ్య, సర్పంచు పెరుమాళ్ల శేషన్న, ఎంపిటిసి గోపాల్, ఎంపిడిఒ వెంకటరమణ, తహశీల్దార్ భారతి, ఎంఇఒ సుభాన్, ఇఒఆర్‌డి పుల్లయ్య,సిఐ సుధకార్‌రెడ్డి,ఎస్ఐ నాగర్జున, వైసిపి నాయకులు వెంకటరెడ్డి,రామకృష్ణ,సత్యనారయణరెడ్డి, వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు, పొదుపు సంఘాల మాహిళలు పాల్గొన్నారు. **శిరివెళ్ల** : మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శిరివెళ్లలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా 972 పొదుపు సంఘాల మహిళలకు రూ. 8 కోట్ల 31 లక్షలు మెగా చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సలాం, ఎంపిపి వసీం, జడ్పి వైస్ చైర్మన్ దిల్షాద్ నాయక్, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి, వైస్ చైర్మన్ నరహరి, శిరివెల్ల మండల కన్వీనర్ ఇందూరి ప్రతాప్ రెడ్డి, సర్పంచులు మేరువ నరసింహ రెడ్డి, మందాల రాధిక శివారెడ్డి, జింకల నాగన్న, లక్కాకుల సాలమ్మ చంద్ర, వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరైన చెక్కులను శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం తన కార్యాలయంలో బాధితులకు అందజేశారు. నియోజకవర్గంలోని పలువురికి రూ.7.63 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన శ్రీశైలం ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

కమిషనర్‌కు చిత్ర పటాన్ని అందజేస్తున్న ఇఒ లవన్న

విజయవాడలోని దేవదాయశాఖ ప్రధానకార్యాలయములో దేవదాయ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సత్యనారాయణని కార్యనిర్వహ ణాధికారి ఎస్. లవన్న మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌కి భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ప్రసాదం, శేష వస్త్రాలు, స్వామిఅమ్మవార్ల చిత్రపటం అందజేశారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎస్పి సుధాకర్ రెడ్డి

పట్టణంలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను డిఎస్పి సుధాకర్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. సెయింట్ ఆన్స్ స్కూల్, ప్రజ్ఞ పాఠశాల, రాఘవేంద్ర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, వైపిపిఎం ఉన్నత పాఠశాల తదితర కేంద్రాలను ఆయన పరిశీలించి, పట్టణ ఎస్పై వెంకట్ రెడ్డి, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. **చాగలమర్రి** : చాగలమర్రి పట్టణంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆళ్లగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని జడ్పీ బాలుర, బాలికల, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలల్లోని కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ పరీక్షా సమయంలో బయటి వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు పరీక్షా కేంద్రాల సమీపానికి రాకుండా విధినిర్వహణలో ఉన్న పోలీసులు పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్పై రమణయ్య పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్
చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 246/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

P.Venkata Raju మరియు 3 ఇతరులు

.... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) P.Venkata Raju S/o P.Venkata Raju H.No.29-175-4, SBI Colony, Nandyal.
2) S.Shahabuddin S/o S.Nooruddin, SG Teacher, Mandl Parisad School, S.Kottala Village, Panyam Mandal, Nandyal Dist.
3) V.Manohar S/o V.Prakasham Junior Lineman, APSPDCL Department, Nandyal Dist.
4) Shaik Rasool S/o S.Thangeles Saheb, Cleaner, Junior Assistant, SRBC Circle No.1, Nandyal Dist.

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 11,61,200/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 3 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

**బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్
ఆఫ్ చిట్స్/ఆర్బట్రేటర్ కర్నూలు.**

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ రణధీర్

పట్టణంలో 'ఉపాధి' పనులు కల్పించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని ఆత్మకూరు మున్సిపాలిటీలో అమలు చేసి వ్యవసాయ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు షేక్ ఇస్మాయిల్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులను కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేరళ, త్రిపుర, పశ్చిమబెంగాల్లో వామపక్ష ప్రభుత్వాల పాలనలో పట్టణ ఉపాధి హామీ పథకాలు అమలు చేశాయని, అందుకు ఆయా రాష్ట్రాలు అప్పుడే చట్టాలను కూడా చేశాయని అన్నారు. 2020 నుంచి ఒరిస్సా, హిమాచల్ ప్రదేశ్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లోనూ పట్టణ ఉపాధి హామీ పథకం పనులు అమలవుతున్నాయన్నారు. ఆయా రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లోనూ మున్సిపల్ పట్టణాలలో కూలీ పనులు కల్పించాలన్నారు. సమావేశంలో శివుడు, గణపతి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఆత్మకూరు

జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో గ్రామపంచాయతీ, గ్రామ ప్రజల సహకారంతో సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం కర్ణ, రైతు సంఘం నాయకులు టి రసూల్ హాజరైయ్యారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం మాట్లాడుతూ గ్రామంలోని గత సంవత్సరం లాగే మంచినీళ్ళ తోపాటు మజ్జిగ ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంగలి రాముడు, తెలుగు చిన్న పుల్లయ్య, ఏసన్న, సిద్దన్న గారి వెంకటేశ్వర్లు, చిన్న మద్దిలేటి, బుజ్జన్న, ఆటో రమేష్, చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్యూస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఆరెంజ్ జ్యూస్

ప్రజాశక్తి - పాములపాడు

పదోతరగతి విద్యార్థులకు పాములపాడు మాజీ సర్పంచ్ ఏ విజయసింహారెడ్డి ఆరంజ్ జ్యూస్‌ను వేసవి దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాములపాడు ఎస్పై జి అశోక్ జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పై అశోక్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి మజ్జిగ, జ్యూస్, లెమన్ వంటి చల్లని ద్రవాలను విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లమూరి వెంకటేశ్వరరావు, బాలాజీ ఆగ్రో ఏజెన్సీస్ ప్రొప్రైటర్ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి - శిరివెళ్ళ

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందని వీరారెడ్డి పల్లి సర్పంచ్ మందాల రాధిక శివా రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందాల రాధిక సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి ప్రచారం ప్రజా సమస్యలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో గృహసారిధి అన్నపురెడ్డి శివా నాగి రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - ప్యాపిలి

రిక్షా కార్మికులకు, హమాలీలకు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయమునకు వెళ్లి డీటీ మారుతికు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి కార్మికులకు రిక్షావారికి హమాలీలకు ఇంతవరకు ఒక ఇళ్ల పట్టా కూడా లేదని అన్నారు. జగనన్న కాలనీలోనైనా వీరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీనివాసులు,రాము రవికుమార్, గోవిందు, చాందు, సుంకన్న పాల్గొన్నారు.

డీటీకి వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

ఫీల్డ్ అసిస్టెంట్‌ను భర్తీ చేయండి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడులో ఖాళీగా ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయాలని ఎంపీడీవో సుమిత్రమ్మకు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలం నుండి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదని వారు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రవి చనిపోవడంతో సీనియర్ మేటిగా ఉన్న లింగస్వామి అనే వ్యక్తి చేత కొంతకాలం ఉపాధిహామీ అధికారులు పనిచే యుచుకున్నారని, అతనికే ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. లింగస్వామికి గ్రామ పంచాయతీ తీర్మానం ఇచ్చినప్పటికిని అధికారులు కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే లింగస్వామి కి ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాంబాబు, ఆర్ఎస్ఆర్ గోపాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ రాజు, నాగరాజు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు : ఎంఎస్ఎఫ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఈనెల 13, 14వ తేదీలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఎఫ్ (మాదిగ విద్యార్థి ఫెడరేషన్) నంద్యాల జిల్లా కన్వీనర్ అనిల్ మాదిగ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని ప్రతి గ్రామం, పట్టణాలలో పండగ వాతావరణం తలపించేలా ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన కోరారు. కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేత జట్లకు మొదటి బహుమతి రూ.10000, రెండవ బహుమతి రూ.8000, మూడో బహుమతి రూ.6000, నాలుగో బహుమతి రూ.4000, 5వ బహుమతి రూ.2000, ఆరో బహుమతి ఒక వెయ్యి రూపాయలు ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

క్రికెట్ విజేతగా ముసలమడుగు

ప్రజాశక్తి - కొత్తపల్లి

జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ముసలమడుగు జట్టు విజేతగా నిలిచిన్నట్లు నిర్వాహకులు విష్ణు, మహేష్, వెంకట్, రమేష్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ముసలమడుగు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో ఈస్టర్ పండగను పురస్కరించుకొని జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీల్లో 23 టీములు పాల్గొన్నాయన్నారు. సోమవారం ముసలమడుగు బీసీ ముసలమడుగు ఎస్సీ జట్లు ఫైనల్ మ్యాచ్ ఆడగా ముసలమడుగు ఎస్సీ జట్టుపై ముసలమడుగు బీసీ జట్టు విజయం సాధించి మొదటి బహుమతి కైవసం చేసుకుంది. మొదటి బహుమతి రూ.20,016లతో పాటు కప్‌ను ముసలమడుగు బీసీ జట్టుకు ఇవ్వడం జరిగింది. రెండో బహుమతి రూ. 10,016లతో పాటు కప్‌ను ముసలమడుగు ఎస్సీ జట్టుకు ఇవ్వడం జరిగింది. క్రీడా స్ఫూర్తితో క్రీడా పోటీల్లో పాల్గొని వారం రోజుల నుంచి ఎక్కడ ఎలాంటి సమస్య రానివ్వకుండా నిర్వాహకులకు సహకరించిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుజట్ల క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి - బనగానపల్లె

తహసిల్దార్‌ను సన్మానిస్తున్న డీలర్ల సంఘం నాయకులు

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్‌ను డీలర్ల సంఘం నాయకులు సన్మానించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం లో శ్రీనివాసులు గౌడ్‌ను తహశీల్దార్ల సంఘం అధ్యక్షులు కోనేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు కొత్తపేట కర్నాటి సురేంద్రబాబు, చెరువు పల్లె నాగరాజు, డీలర్ మహబూబ్ షా, డీలర్లు పాల్గొన్నారు.

S.A.R.M COLLEGE OF EDUCATION
ALLAGADDA - 518543, NANDYAL (DISTRICT)

Management and Spot Admissions
Seats are available - 2022-24

Under "B" Catagory - 25% No of Seats : 12
Under Spot Admissions : 26 Seats : EWS : 05

QUALIFICATIONS : Any graduate B.A, B.Com, B.Sc.,
B.Teach : For OC Category 50 % Marks
B.C., S.C., S.T- 45% of Degree Marks
Fees : As Prescribed by Govt Of A.P.

Principal
CONTACT NO'S : 9490005027 : 9440761686, 9866053053
LAST DATE : 12-04-2023

కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఈస్టర్ పండగ సందర్భంగా బండి లాగుడు పోటీల్లో పాల్గొని అకాల మరణం చెందిన వెంకటరమణ మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళు లర్పించారు. ఈస్టర్ పండగ సందర్భంగా ఉత్సాహంగా బండి లాగుడు పోటీల్లో పాల్గొన్న వెంకటరమణ అనంతరం చాతిలోనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నంద్యాల పట్టణంలోని ఇండస్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యువకులు క్రీడల్లో పాల్గొనే ముందు తమ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని క్రీడల్లో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. వెంకటరమణ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, సర్పంచ్ సూలా రాణి, టిడిపి నాయకులు రామసుబ్బయ్య, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్, సింగవరానికి చెందిన అబ్దుల్ కలాం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు రావడం లేదు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని ప్రాతకోట, లక్ష్మాపురం,పగిడ్యాల,పాలమర్రి గ్రామాలలో నీరు సరఫరా చేయడం లేదని సోమవారం ఆ గ్రామ మహిళలు ఎమ్మెల్యే ఆర్థర్ ముందు మొర పెట్టుకున్నారు. అసలే వేసవి కాలం ఎండలు మండి పోతున్నాయని నీటి సరఫర చేయడం లేదని అధికారులకు చెప్పినా పట్టించు కోవడంలేదని ఎమ్మెల్యే మందు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శివకుమార్‌ను పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సమస్యను తక్షనమే పరిష్కరించాలని ఆదేశించారు. రెండు నెలల నుంచి రేషన్ బియ్యం వేయడం లేదని పగిడ్యాల 5వార్డు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని రాగా ఎందుకు బియ్యం వేయడం లేదని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. మహిళలు తహశీల్దార్ భారతిని నిలదీస్తే తనకు అర్జి ఇస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అక్కడ నిలబడకుండా వెళ్లిపోయారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ఎమ్మెల్యే ఆర్థర్

బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా విజయ్ నాయక్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా గోరకల దొడ్డి తాండ వాసి అడ్వకేట్ విజయ్ నాయక్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బంజారాల సమస్యలపై అనేక కేసులు వాదించారు. ఈ మేరకు ఆయన జిల్లా అధ్యక్షుడిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర మాజీ ఐజి డిటి నాయక్, రిటైర్డ్ ఎస్పీ లక్ష్మణ్ నాయక్, ఐఎఎస్ చిన్న రాముడు నాయక్ ఎన్నిక అయిన వారితో ప్రమాణస్వీకారం చేయించారు. డిటి నాయక్, ఐఎఎస్ చిన్న రాముడు నాయక్, ఎస్పీ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు అన్నారు. అనంతరం నంద్యాల జిల్లా అధ్యక్షుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 52వ జీవోను విరమింప చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ నాయక్ కోశాధికారిగా కేశాలు నాయక్, నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్ నాయక్, రంగస్వామి నాయక్, ఆర్గనైజర్ సెక్రటరీగా కృష్ణ నాయక్, రాముడు నాయక్, వెంకటేష్ నాయక్, తిరుపాల్ నాయక్, రామ్, బాలాజీ, నాయక్, వెంకటేష్ నాయక్‌లను ఎన్నుకున్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

(5వ పేజీ తరువాయి...) ప్రభుత్వం చిల్లు పెడుతోందన్నారు. సంక్షేమ పథకాలు కొంతమందికి ఇచ్చి 80 శాతం ప్రజలను నిట్టనిలువుగా ముంచేసి ఇప్పుడు జోలె పట్టుకుని ఇంటింటికి స్టిక్కర్లు ఏ ముఖం పెట్టుకొని అంటిస్తారని దుయ్యబట్టారు. ఆర్ఎఆర్ఎస్ భూములు నిర్వీర్యం చేసి మెడికల్ కాలేజ్ పేరుతో ప్రజలను, రైతులను మోసం చేశారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనించి ఇటీవల చెప్పుతో కొట్టినట్లు ఎమ్మెల్సీ ఫలితాలు ఇచ్చారన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. **రుద్రవరం :** రాష్ట్రంలో పెంచినవిద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మండలం కేంద్రంలోని రుద్రవరంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టిడిపి నాయకులు నిరసన చేపట్టారు. నాయకులు పెద్ద పుల్లారెడ్డి, రామ సుబ్బారెడ్డి, అల్లడి శేఖర్, బండారు బాలరాజు రాజారావు, రెక్కల మనోహర్ రెడ్డి, పకీరయ్య గౌడ్, నాగేంద్ర గౌడు, దస్తగిరి, రాజశేఖర్ రెడ్డి,యువరాజు, రామయ్య పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** పట్టణంలోని టిడిపి కార్యాలయం నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి మండల నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు అమడాల మద్దిలేటి, వల్లంపాడు సర్పంచి జగదీశ్వర్ రెడ్డి, సౌదరదిన్నె వెంకటసుబ్బారెడ్డి, బిజినవేముల డి హుస్సేనయ్య, తెలుగు యువత అధ్యక్షుడు బాల మద్దిలేటి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పెనుగొండ రాజశేఖర్, కలగొట్ల గడ్డం నాగార్జున రెడ్డి, వల్లం పాడు నారాయణరెడ్డి, గులదుర్తి హరి, రేవనూరు ఏవి సుబ్బారెడ్డి, చిన్న కొప్పెర్ల వెంకటసుబ్బారెడ్డి, లింగాల నాయుడు, నాగేంద్ర, బనగానపల్లె మురళి, కులాయి భాష, కార్యకర్తలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, నాయకులు రమణారెడ్డి, కటికం శేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, డిఎం బాష కిట్టు పాల్గొన్నారు. **పగిడ్యాల :** టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పగిడ్యాల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. టిడిపి నాయకులు వాసురెడ్డి,పగడం శేఖర్, నాగశేషులు, నాగేశ్వరరావు, అశోక్, శ్రీనివాసులు, చిన్న రాముడు, పండు, ఆవుల శ్రీనివాసులు, ఎల్లస్వామి, గోకారి, విజయ్‌కుమార్,సాంబశివుడు,బాబు, రాంబాబు నాగరాజు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** ఆత్మకూరు సబ్ స్టేషన్ ఎదుట సీనియర్ నాయకులు శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ కంచర్ల గోవింద రెడ్డిల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్లాపురం బాషా, ఫకృద్దిన్, శాబుద్దిన్, గౌడ్, శ్రీను, గంగాధర్ రెడ్డి, శరత్, రామమూర్తి, మురళి, సుబ్బయ్య, నబి, రహంతుల్లా, జలీల్, న్యమతుల్లా తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, కార్యదర్శి షేక్షావలి చౌదరిల ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ఎదురుగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, జాకీర్ మాజీ ఎంపీటీసీ, కౌన్సిలర్స్ రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు:** టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షులు హరి నాథ్ రెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి మాట్లాడారు. అనంతరం సబ్ స్టేషన్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు గోవిందు, తెలుగు యువత అధ్యక్షులు మధు కృష్ణ, శివ శంకర్ స్వామి, ఆది రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బాల మల్లేశ్వర్ రెడ్డి, స్వాములు, అబ్దుల్ ఆఫీస్, రామ చౌదరి, రామకృష్ణ, ఏసేపు, ఆదినారాయణ పాల్గొన్నారు. **గడివేముల :** సబ్ స్టేషన్ వద్ద మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, బూజనూరు రామచంద్రారెడ్డి, దుర్గేష్ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

**మహారాజ శ్రీ డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.82/2022**

బి.మద్దిలేటి S/o చిన్న మద్దిలేటి,
వయస్సు 61 సం॥, R/o డోన్ (టౌన్ & మండలం),
నంద్యాల (జిల్లా). ...పిటిషనర్

Vs

1) చింతల పద్మావతమ్మ @ పద్మావతి W/o Late బాస్కర్ రెడ్డి, హిందు, H.No. 4/148, Near శారద స్కూల్, సుందర్ సింగ్ కాలనీ, డోన్ (T & M).
2) రాములమ్మ W/o వెంకటేశ్వర రెడ్డి, హిందు, H.No. 7-2-24-3, నెహ్రూనగర్, డోన్ టౌన్.
3) శంకర్ రెడ్డి S/o జయరంగారెడ్డి ఇంటి నెం. 7-2-29-20-2, నెహ్రూనగర్, డోన్ టౌన్.
4) లక్ష్మిదేవి @ ఆంటి W/o తిరుపతయ్య, హిందు, H.No. 3-92-8, డోన్ టౌన్.
5) కెశన్న S/o కెశన్న, హిందూ, Rtd టీచర్, నియర్ సాయి డిగ్రి కాలేజి, డోన్ టౌన్.
6) శకుంతలమ్మ W/o మాదవక్రిష్ణ గౌడ్, హిందు, గీత ఐసు ప్యాక్టరి, డోన్ టౌన్.
7) గోరంట్ల S/o మాదన్న, హిందూ, ఇంటి నెం.17-110, పాతపేట, డోన్ టౌన్.
8) మాదవక్రిష్ణ గౌడ్, S/o గోరంట్ల, హిందూ, ఇంటి నెం.17-112, పాతపేట, డోన్ టౌన్.
9) కుమారి, W/o డి.సి రమేష్, హిందూ, ఇంటి నెం.4-140-41-3, టీచర్స్ కాలనీ, డోన్ టౌన్.
10) లక్ష్మిదేవి, W/o రామాంజి, హిందూ, ఇంటి నెం.4-149-32-11-56-2, టీచర్స్ కాలనీ, డోన్ టౌన్. ...రెస్పాడెంట్స్

నంద్యాల జిల్లా డోన్ గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు ఐ.పి లో పిటిషనర్ బి.మద్దిలేటి S/o చిన్న మద్దిలేటి, డోన్ టౌన్ & గ్రామములో ఆయనకు వ్యాపారములో నష్టం జరిగినందు వలన అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితి బాగుగా లేనందువలన తనను దివాల దారునిగా తీర్మాణం చేయమని కోరుతు పై కోర్టులో ఐపి అర్జీని దాఖలు చేసియున్నాడు. ఇందు పైన ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 12/04/2023 తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరు కానీ మీతరపు వకీలు గారు గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 12-04-2023

జి.శేషశయనరావు,
కె.నారాయణ,
అర్జీదారుపరం అడ్వకేట్స్,
డోన్, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్
చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 49/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

B.Sreerama Chandrudu (Died) By Lrs 1to 3 మరియు 9 ఇతరులు

.... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 9 గురికి నోటీసులు

1) B. Murali Krishnudu
2) B.Nanda Kishore
3) B.Mahesh
No. 1 to 3 are sons of late B.Sreerama Chandrudu R/o D.No.28-790-188, MIG -II APHB Colony, Nandyal.
4) B.Rajinamma W/o S.J.P S.P.J. Raj Kumar Hostel Walfare Officer, Govt SW Girls Hostel Near Collecctor Office, Kurnool.
5) A.Lakshmi Sankaraiah s/o Venkateswarlu, Hostel Walfare Officer, Govt SW Boys Hostel Allagadda, (M), Nandyal (Dt).
6) T.Bhaskar s/o T.P.Lakshmanna, Hostel Walfare Officer, Govt SW Boys Hostel, Kodumuru (M), Kurnool (Dist).
7) M.Naga Maddaiah S/o Rayappa, Hostel Walfare Officer, Govt SW Boys Hostel, Pagidyala.
8) M.Khaja Hussain S/o M.Chinna Fakruddin, Hostel Walfare Officer, Govt SW Boys Hostel, Chinna Vangali, Kurnool Dist.
9) B.Raju S/o B.Jayanna, Assistant social welfare officer, social welfare officer department, Velpanuru (V), Velugodu (M), Nandyal (Dt).

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 23,62,850/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 9 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

**బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్
ఆఫ్ చిట్స్/ఆర్బట్రేటర్ కర్నూలు.**